# 227.

యెషయా 61:6-11

పల్లవి:ఆనందించెదము యెహోవాలో
అతిశయించును మాదు ఆత్మ
రక్షణ వస్త్రములతో యెహోవా మమ్ము
నీతి వస్త్రమున్ ధరింపజేసె

1. పరదేశులము మమ్ము ప్రభువా దేవా
నీదు యాజక సేవకులనెదరు
జగమున జనముల భాగ్యంబిచ్చి
ప్రభవింతురంటివి ప్రభావముతో ॥ఆనంది॥

2. అన్యులు చేసిన అవమానమునకు
ప్రతిగా మాకు రెట్టింపు ఘనతను
నిందకు ప్రతిగా పొందిన భాగము
అనుభవించుచు హర్షింతురంటివి ॥ఆనంది॥

3. వారు తమదు దేశమునందు
రెట్టింపు భాగము - నకు కర్తలౌదురు
నిత్యానందము వారికి కలుగును
ఎన్నడు వారిని విడువనంటివి ॥ఆనంది॥

4. న్యాయము చేయుట నాకెంతో ప్రీతి
అన్యాయపు సొత్తు నా కసహ్యము
సత్యము బట్టి ప్రతిఫల మిచ్చుచు
నిత్యనిబంధన చేసెదనంటివి ॥ఆనంది॥

5. జనములకు వారి సంతతి తెలియును
జనముల మధ్యను ప్రసిద్ధినొందును
యెహోవా ఆశీర్వ-దించిన జనమని
ఒప్పుకొందురు చూచినవారు ॥ఆనంది॥

6. భూమి మొలకను మొలిపించునట్లుగా
తోటలో మొలిచిన విత్తనమువలె
జనముల యెదుట ప్రభు యెహోవా
నీతి స్తోత్రములను ఉజ్జీవింపజేయును ॥ఆనంది॥

7. క్రీస్తునందు మాకిచ్చినయట్టి
ఆత్మ బంధిత ప్రతి ఆశీస్సులకై
సర్వోన్నతుడా సన్నుతించుచు
హల్లెలూయ స్తోత్రముల్ ఆరోపింతుము ॥ఆనంది॥